MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 335 | బుధవారం 22 అక్టోబర్ 2025 | పేజీలు : 4 | వెల : 3/-

# డేటా సెంటర్లకు ఏపీలో అపారమైన అవకాశాలు





ఏపీ-యూఏఈ మధ్య పారిశ్రామిక బంధం బలపడేందుకు సహకారం ఇవ్వండి

దుబాయ్‌లోని భారత ఎంబసీ ప్రతినిధుల భేటీలో సీఎం చంద్రబాబు

అమరావతిలో రూ.100 కోట్లతో ప్రపంచ స్థాయి గ్రంథాలయానికి శోభా గ్రూప్ విరాళం




**(అంకుశం ప్రతినిధి, దుబాయ్, అక్టోబర్ 22):**

ఆంధ్రప్రదేశ్-యూఏఈ మధ్య పారిశ్రామిక బంధం బలపడేలా సహకరించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దుబాయిలోని భారత రాయబార కార్యాలయం ప్రతినిధులను కోరారు. పెట్టుబడుల సాధనకు, నవంబర్ నెలలో జరిగే భాగస్వామ్య సదస్సుకు ఆహ్వానాలు పలికేందుకు యూఏఈలో మూడు రోజుల పర్యటన నిమిత్తం బుధవారం సీఎం చంద్రబాబు దుబాయ్ చేరుకున్నారు. ఈ సందర్భంగా దుబాయ్, అబుదాబి దేశాల్లో భారత రాయబార కార్యాలయం ప్రతినిధులతో సీఎం భేటీ అయ్యారు. దుబాయ్ ఇండియన్ కాన్సుల్ జనరల్ సతీష్ కుమార్ శివన్, అబుదాబిలోని ఇండియన్ ఎంబసీ డిప్యూటీ చీఫ్ ఆఫ్ మిషన్ అమర్నాథ్‌తో సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. దుబాయ్ సహా యూఏఈ దేశాల్లోని వివిధ కంపెనీల వివరాలు, ఏపీలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, ఏయే రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు అనువుగా ఉంటుందనే అంశాలపై వారితో చర్చించారు. గ్రీన్ ఎనర్జీ, టెక్నాలజీ, క్వాంటం కంప్యూటింగ్, పెట్రో కెమికల్స్, పోర్టులు, లాజిస్టిక్స్, ఏవియేషన్, ఇండస్ట్రియల్ పార్కులు, రియల్ ఎస్టేట్, డేటా సెంటర్లు, ఆతిథ్య రంగం, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించేలా ఏపీలో వనరులు, అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని ముఖ్యమంత్రి చెప్పారు. గూగుల్ సంస్థ విశాఖలో అతిపెద్ద డేటా ఏఐ హబ్ 15 బిలియన్ డాలర్లతో పెట్టుబడులు పెడుతోందని సీఎం వారికి వివరించారు. ఏపీకి 1054 కిలోమీటర్ల పొడవైన సుదీర్ఘ తీరప్రాంతంలో పోర్టులు, ఎయిర్ పోర్టులు, హార్బర్లను అభివద్ధి చేస్తున్నామని వెల్లడించారు. ఏపీలో లాజిస్టిక్స్ రంగాన్ని అభివద్ధి చేసేలా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించినట్టు సీఎం వివరించారు. యూఏఈ దేశాల సావరీన్ ఫండ్స్ ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అవకాశాలపైనా వారితో ముఖ్యమంత్రి చర్చించారు. ఆంధ్రప్రదేశ్ లో వివిధ రంగాల్లో అపారమైన అవకాశాలను సద్వినియోగం చేసుకునేలా దుబాయ్ సహా వివిధ దేశాల కంపెనీలకు వివరించాలని ఎంబసీ - మిగతా2లో

## దేశ రాజధాని ఢిల్లీలో రోజురోజుకీ క్షీణిస్తోన్న వాయు కాలుష్యం

- ప్రమాదకర స్థాయికి చేరుకున్న గాలి కాలుష్యం..
- తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు



## మైనర్ బాలికపై అత్యాచారయత్నం

నిందితుడిని వెంటనే పట్టుకోండి

కాకినాడ ఎస్పీని కోరిన మహిళా కమిషన్ చైర్ పర్సన్ శైలజ



**(అంకుశం ప్రతినిధి, అమరావతి, అక్టోబర్ 22):**

కాకినాడ జిల్లా తునిలో మైనర్ గురుకుల విద్యార్థినిపై జరిగిన అత్యాచారయత్న ఘటనపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. బంధువునంటూ విద్యార్థినిని పాఠశాల నుంచి తోటల్లోకి తీసుకెళ్ళి వేధించిన కీచకుడి ఉదంతం - మిగతా2లో

## ఆక్వా రంగ అభివృద్ధికి మంత్రి లోకేష్ కృషి అభినందనీయం

**ఆస్ట్రేలియాతో ఆక్వా బంధం ఏపీ రైతులకు కొత్త అవకాశాలకు నాంది**

**ఆస్ట్రేలియాలో ఏపీ ఆక్వా రైతుల అభివృద్ధి దిశగా మంత్రి లోకేష్ ఆలోచనలకు మంత్రి అచ్చెన్న అభినందనలు**

**(అంకుశం ప్రతినిధి, అమరావతి, అక్టోబర్ 22):**



రాష్ట్ర ఆక్వా రంగాన్ని ప్రపంచస్థాయికి తీసుకెళ్లేందుకు మంత్రి నారా లోకేష్ గారు చేస్తున్న కషి అభినందనీయం అని వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గారు పేర్కొన్నారు. ఆస్ట్రేలియాతో ఆక్వా బంధం కొత్త అవకాశాలకు నాంది కానుందని ఆయన అన్నారు. అమెరికా విధించిన అధిక సుంకాల నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా ఏపీ ఆక్వా ఉత్పత్తులకు కొత్త మార్కెట్లు కల్పించాలనే లోకేష్ దూరదష్టి ప్రశంసనీయం అని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఆస్ట్రేలియా పర్యటనలో ఏపీ ఆక్వా రైతుల అభివద్ధి దిశగా ఆలోచించిన మంత్రి లోకేష్ నిబద్ధతను ఆయన అభినందించారు. ఆక్వా ఉత్పత్తుల నాణ్యత పెంపు, నిల్వ సామర్థ్యం, ప్రాసెసింగ్, కోల్డ్ చైన్, ప్యాకేజింగ్ రంగాల్లో ఆధునిక సాంకేతికతకు ప్రాధాన్యం ఇవ్వడం వల్ల రైతులకు లాభం చేకూరుతుందని తెలిపారు. ఏపీ సీ ఫుడ్ బ్రాండ్‌కి అంతర్జాతీయ గుర్తింపు తేవాలన్న మంత్రి లోకేష్ సంకల్పం రాష్ట్రానికి గౌరవం తెస్తుందని అన్నారు. రాష్ట్రానికి 1,000 కిలోమీటర్ల విస్తీర్ణం గల సముద్రతీరం ఆక్వా పరిశ్రమకు బలమైన ఆధారమని, ఈ రంగంలో పెట్టుబడులను ఆకర్షించడంలో ప్రభుత్వం చురుకుగా వ్యవహరిస్తోందని పేర్కొన్నారు. నైపుణ్యాభివద్ధి, పరిశోధన, సాంకేతిక రంగాల్లో మంత్రి లోకేష్ చూపుతున్న ప్రగతిశీల ఆలోచనలను ప్రశంసిస్తూ, వెస్టన్ సిడ్నీ వర్సిటీతో సంయుక్త పరిశోధన కార్యక్రమాలకు తీసుకుంటున్న చర్యలు ఆహ్వానించదగినవని అన్నారు. రైతులకు స్మార్ట్ ఫార్మింగ్ టెక్నాలజీ అందించే చర్యలు ప్రశంసనీయం అని వ్యాఖ్యానించారు. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం పెట్టుబడుల వర్షం కురుస్తోందని, ఆక్వా రంగం అభివద్ధి ద్వారా వేలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించబడతాయని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

# కర్ణాటకలో మారుతున్న రాజకీయాలు

సీఎంగా డీకే శివకుమార్

మా నాన్న సిద్ధరామయ్య కెరీర్ ముగిసినట్లే..

తర్వాతి సీఎం సతీశ్ ఝర్కిహోళి

సిద్ధరామయ్య కుమారుడి సంచలన ప్రకటన



**(అంకుశం ప్రతినిధి, బెంగళూరు, అక్టోబర్ 22):**

కర్ణాటక రాష్ట్రంలో రాజకీయాలు శరవేగంగా మారుతున్నాయి. కర్ణాటకలో సీఎం మార్పు అంశంపై రాజకీయ వేడి కొనసాగుతోన్న వేళ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కుమారుడు యతీంద్ర సంచలన వ్యాఖ్యలు చేశారు. తన తండ్ర రాజకీయ జీవితం చివరి దశలో ఉందన్నారు. అంతేకాదు.. కర్ణాటకలో కాంగ్రెస్ నాయకత్వాన్ని నడిపించేందుకు - మిగతా2లో

# భూ భారతి చట్టంపై జీపివోలకు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి





**జగిత్యాల :** భూ భారతి చట్టం పై జీపివో లకు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు.బుధవారం జగిత్యాల సమీకృత జిల్లా కార్యాలయం లో జీపివో లకు భూ భారతి చట్టంపై శిక్షణ, అవగాహన, విధి నిర్వహణ బాధ్యతలపై శిక్షణ తరగతులు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూప్రతి రెవెన్యూ క్లస్టర్ కు ఒక గ్రామ పాలనాధికారి (జీపివో) ఉంటారని తెలిపారు. గ్రామ పాలనాధికారులు రికార్డుల నిర్వహణ, భూమి హక్కుల రికార్డు (ఆర్.ఓ.ఆర్), వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ మరియు మ్యూటేషన్, వారసత్వంగా వచ్చిన భూములను మ్యూటేషన్, ఇతర మార్గాల ద్వారా వచ్చిన భూమికి మ్యూటేషన్, సాదా బైనామాల క్రమబద్ధీకరణ, పట్టాదారు పాసుపుస్తకాలు, వివిధ రకాల రెవెన్యూ సర్వీసుల గురించి నూతన జీపివోలకు శిక్షణ మరియు అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. భూ భారతి చట్టంలోని ముఖ్యమైన సెక్షన్ల గురించి జీపివో లకు వివరించారు.అలాగే జీపివోలు గ్రామ పటం, ప్రాథమిక సమాచారం,నీరు,ఇసుక, ఇతర మైనింగ్ కార్యకలాపాలపై నియంత్రణ తోపాటు, కులం, నివాసం,ఆదాయం, లోకల్ ఏరియా, ఇతర ధృవీకరణ పత్రాల మంజూరు కొరకు విచారణ నివేదికలో క్రియాశీలంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. విలేజ్ మ్యాప్ ఖచ్చితంగా విధి నిర్వహణలో వెంట ఉండాలని, సెత్వార్, ఖాస్రా వంటి రికార్డులపై ఖచ్చితమైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు.ప్రకృతి వైపరీత్యాలు, అసాధారణ సంఘటనలు జరిగినప్పుడు స్థానికంగా ఉండాలని, ప్రాథమిక సమాచారం మండల తహసీల్దార్, ఉన్నతాధికారులకు తెలియజేయాలని తెలిపారు.శిఖం భూములు, ప్రభుత్వ భూముల ఆక్రమణ జరగకుండా నెలలో కనీసం రెండుసార్లు సందర్శించాలని తెలిపారు.గ్రామాల్లోని ఇసుక, మట్టి అక్రమ రవాణా అరికట్టాల్సిన బాధ్యత జీపివోలదేనని తెలిపారు. జిల్లాలో టిప్పర్ లతో మట్టి, ఇసుక రవాణాకు అనుమతులు లేవని,స్థానిక తహసీల్దార్ అనుమతులతోఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే ట్రాక్టర్ లలో ఇసుక కానీ మట్టి కానీ రవాణా చేయవచ్చని తెలిపారు. ఆనంతరంఅదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్ లత మాట్లాడుతూ రెవెన్యూ వ్యవస్థ ప్రభుత్వ పాలనలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.రెవెన్యూ చట్టాలపై సమగ్రంగా అవగాహన కలిగి ఉండాలని నూతన జీపివోలకు సూచించారు. గ్రామాల్లోని ప్రభుత్వ భూములను పరిరక్షించడంలో ముఖ్య భూమిక వహించాలని కోరారు.అలసత్వం చూపకుండా నిబద్దత, క్రమశిక్షణ తో విధులు నిర్వహించాలని తెలిపారు.గ్రామభివృద్ధిలో గ్రామ పాలనాధికారుల బాధ్యత కీలకం కాగా ప్రలోబాలకు లొంగకుండా అర్జీదారుల అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదించాలని కోరారు.రెవెన్యూ సెక్షన్ల పై పూర్తి పట్టు ఉండాలని ఏవైనా సందేహాలుంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ఆనంతరం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజ గౌడ్ మాట్లాడుతూగ్రామంలోని భూ సమస్యలపై క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించాలని,ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలకు అర్హులను ఎంపిక చేయాల్సిన బాధ్యత జీపివోల దేనని పేర్కొన్నారు.భూ భారతి చట్టం,సర్టిఫికేట్ వెరిఫికేషన్ లాంటి ముఖ్య పనులను జీపివోలు నిర్వర్తించాలని అందుకు పూర్తి అవగాహన తప్పనిసరిగా ఉండాలని కోరారు.రెవెన్యూ చట్టంలోని పలు ముఖ్య సెక్షన్ల గురించి వివరించారు. గ్రామసభల్లో నిర్వహించిన భూ భారతి సదస్సుల్లో వచ్చినటు వంటి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించలన్నారు. గ్రామాల్లోని ఇసుక, మట్టి అక్రమ రవణాలను నిలువరించాల్సిన బాధ్యత జీపివోల దేనని తెలిపారు.చట్టాలను ఉపయోగించే సందర్బంలో రూల్స్ పాటించాలని,సమస్యలను పరిష్కరించే విషయం లో ఏవైనా సందేహాలుంటే పై అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏ.వో హకీమ్,సంబంధిత అధికారులు,జీపివో లు, తదితరులు పాల్గొన్నారు..

# రేవంత్ రెడ్డి పాలన అంతా సగం సగం అంతా ఆగం ఆగం

**సిద్దిపేట :** సిద్దిపేట మార్కెట్ యార్డ్ లో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మాజీ మంత్రి హరీష్ రావు ప్రారంభించారు. మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ రోజు మక్కల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడంలో ఆలస్యం చేయడం జరిగింది. ఇప్పటికే సిద్దిపేట మార్కెట్ యార్డ్ లో 14 వేల క్వింటాళ్ల మక్కలు దళారుల పాలయింది. కొనుగోలు కేంద్రాలు ఆలస్యంగా ప్రారంభించడం వల్ల మక్కల రైతులు మద్దతు ధర కంటే తక్కువకు 1600 రూపాయలకు దళారులకు అమ్ముకోవడం జరిగిందని అన్నారు. ప్రతి ఎకరాకు కేవలం 18 క్వింటాళ్ళు మాత్రమే కొంటామని ప్రభుత్వం కొత్త నిబంధన పెట్టడం దుర్మార్గం. రైతు 25 నుంచి 30 క్వింటాళ్ల మక్కలు పండిస్తే 18 క్వింటాలు మాత్రమే ప్రభుత్వం కొంటా అంటే మిగతాది దళారుల పాలవుతుంది. పండిన పంట అంతా కొంటాం. కొని బోనస్ ఇస్తామన్న రేవంత్ రెడ్డి ఎందుకు కోతలు పెడుతున్నారు. ప్రతి గింజకు మద్దతు ధర ఇచ్చుకుంటా అని, ప్రతి పంటకు బోనసిస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం జాడ లేదు. కొనుగోలు కేంద్రాలను కూడా అడగంగా అడగంగా అరిగోసపెట్టి కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్న ప్రభుత్వం. మక్కలు కొనుగోలు మీద పెట్టిన



నియంత్రణను ఎత్తివేయాలని, పండించిన మక్క పంటను పూర్తిగా కొనాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. రుణమాఫీ చేస్తానని సగం చేసి సగం ఎగ్గొట్టింద్రు. రైతుబంధు ఇస్తా అని రెండు పంటలకు ఇచ్చి రెండు పంటలకు కోత పెట్టింద్రు. బోనస్ కూడా ఒక పంటకు ఇచ్చి ఒక పంటకు ఎగ్గొట్టింది కాంగ్రెస్ పార్టీ. రేవంత్ రెడ్డి పాలన అంతా సగం సగం అంతా ఆగం ఆగం. మిగిలిన రుణమాఫీని ప్రభుత్వం తక్షణమే పూర్తి చేయాలి. అన్ని పంటలకు బోనస్ ఇవ్వాలి. పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నానని అన్నారు.

## అధ్వాన్న పరిస్థితిలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల రోడ్లు

### హ్యూమన్ రైట్స్ సంస్థ చైర్మన్ డా. సీహెచ్ విజయ మోహనరావు



**భద్రాద్రి కొత్తగూడెం :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల రోడ్లు అధ్వాన్న పరిస్థితిలో ఉన్నాయని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ సంస్థ చైర్మన్ డా,, సీహెచ్ విజయ మోహనరావు పేర్కొన్నారు. నేషనల్ ఎస్ టీ రైట్స్ చీఫ్ దిలీప్ కుమారుడు అధ్యక్షతన ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ సంస్థ సమావేశం జరిగింది.ఈ సమావేశం లో ప్రజలు ఎదుర్కొం టున్న తీవ్రమైన సమస్య గురించి చర్చించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూసామాన్యులు, రైతులు, ఉద్యోగస్తులు, వ్యాపారస్తులు, విద్యార్థులు పడుతున్న అగచాట్లు,ఏజెన్సీ ప్రాంతములో బ్రతుకుతున్న గిరిజనులు, దళితులు, ఆయా సామాజిక వర్గం ప్రజలు తీవ్రంగా ఎదుర్కొంటున్న ప్రయాణములు అగచాట్లు అంతా ఇంత కాదన్నారు.రోడ్లు పెద్ద పెద్ద గుంతలు కలిగి తరచు ప్రమాదాలు జరుగుతున్నాయని కమిటీ అభిప్రాయం వ్యక్తం చేసారు.వైద్యం కోసం, ఉద్యోగం, ఇంటర్వ్యూ, పాఠశాలలకు, కళాశాలలకు సమయానికి వెళ్లలేక సతమతమౌతున్న ప్రజల కష్టములు అంతా ఇంత కాదని, దీనికి తోడు వరదలు, గోదావరి ముంపు వలన తీవ్రమైన కష్టములు, ప్రతి రోజు ఇసుక లారీలు సుమారు 400 నుండి 500 అధిక లోడ్ తో నడవటం వలన రోడ్లు తీవ్రముగా దెబ్బతిని, ప్రజలు పడుతున్న కష్టములు భగవంతునికి ముడుతున్నాయని అన్నారు.ప్రభుత్వం, రోడ్లు రవాణా మంత్రిత్వ శాఖలు స్పందించి వెంటనే మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారని అన్నారు. గోదావరి ముంపునకు, వర్షానికి తూరుబాక బ్రిడ్జి వద్ద రిపేర్ వలన వాహనాలు సైడ్ రోడ్ కు దిగి వెళ్తుంటే కూరుకు పోవుట వలన ములకపాడు నుండి ప్రయాణించి భద్రాచలం వెళ్ళటానికి సుమారు 3, 4 గంటల సమయం పడుతుంది. ప్రజలు పడుతున్న కష్టములు ప్రభుత్వం గ్రహించి తగిన మరమ్మతులు చేయవలసినదిగా ఇంటర్నేషనల్ హ్యూమెన్ రైట్స్ కోరుతుందన్నారు. చీఫ్ అడ్వైసర్, వైస్ ప్రసిడెంట్ యేసుజీవం, డిస్ట్రిక్ట్ కోర్డినేటర్స్ పెద్దపుడి కనకరాజు, జి చిరంజీవి, ప్రసిడెంట్ కొట్ర బాబురావు, సెక్రెటరీ తన్నీరు, కృష్ణ, జాయింట్ సెక్రెటరీ తెల్లం శ్రీనివాసు, ట్రేసీర్ మేకల, శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టుల లొంగుబాటు కీలకమైనప్పటికీ అది తాత్కాలికమే

**దోపిడి వ్యవస్థ ఉన్నంత వరకు,ప్రజాతిరుగుబట్లు ఉంటూనే ఉంటాయి**

**బీజేపీ, ఆర్ఎస్ఎస్ , విప్లవ ప్రతి ఘాతక,సైనిక ఆపరేషన్ కగర్ దాడులను ఖండించండి**

**సిపిఐ ( ఎమ్ ఎల్) సీపీ రెడ్డి పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి మల్లేపల్లి ప్రభాకర్ పిలుపు**



**హైదరాబాద్ :** అమరుల త్యాగాలను ఎత్తి పట్టండి బీజేపీ, ఆర్ఎస్ఎస్ , విప్లవ ప్రతి ఘాతక,సైనిక ఆపరేషన్ కగర్ దాడులను ఖండించాలని సిపిఐ ( ఎమ్ ఎల్) సీపీ రెడ్డి పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి మల్లేపల్లి ప్రభాకర్ పిలుపు నిచ్చారు. కేంద్రం లో బీజేపీ,ఆర్ఎస్ఎస్ ,బ్రాహ్మణీయ,మనువాద,దళారీ పెట్టుబడి దారుల విష వలయంలో,ఆపరేషన్ కగర్ అష్ట దిగ్బంధంలో దేశ మూలనివాసుల జీవితాలు చిన్న బిన్నం అవుతున్నాయిభూమి పుత్రులైన అడవి బిడ్డలను అడవి నుండి గెంటి వెయ్యడం అంటే అడివిలో ఉన్న ఖనిజ సంపదను దోసుకోవడం, అందుకు మావోయిస్ట్ లు అడ్డు ఉన్నారని వర్ని డెడ్లైన్ పెట్టే ఆపరేషన్ కగర్ కొనసాగిస్తున్న బీజేపీ, ఆర్ఎస్ఎస్, సామ్రాజ్య వాద దోపిడి సంస్థలు ,అందులో మావోయిస్టుల లొంగుబాటు కీలకమైనప్పటికీ,అది తాత్కాలికమే అవుతుంది,దోపిడి వ్యవస్థ ఉన్నంత వరకు,ప్రజాతిరుగుబట్లు ఉంటూనే ఉంటాయన్నారు., ఈ పోరాటాలు ఏ రూపమైన తీసుకోవచ్చు ,ఇటీవల నేపాల్ యువత తిరుగుబాటు,కేంద్రం లోని బీజేపీ ఆర్ఎస్ఎస్,నిత్యం దళితులు, ముసింలు, క్రిస్టియన్,ఆదివాసీలు,దేశ మూలనివాసీల మీద దాడులు చేస్తూనే ఉన్నాయి,వీటికి తోడు దేశ ,విదేశీ,బహుళజాతి కంపెనీలు దేశ సంపదను దోసుకుంటున్నారు,దీనికి సజీవ సాక్ష్యం కేంద్రంలోని బీజేపీ యే, దేశంలో, దరిద్రం, నిరుద్యోగం, ఆకలిచవులు, వివక్షత మితిమీరి పోయాయి, రాజ్యాంగంలో రాసుకున్న కనీస మౌలిక హక్కులైన కూడా, గూడు, విద్య,వైద్యం,ఉపాధి,కల్పించలేనిఅసమర్థత పాలనలో ప్రజలు మగ్గిపోతున్నారన్నారు.మావోయిస్టు లొంగుబట్లు కోట్లాది పీడిత ప్రజల ఆశలపై నీళ్ళు చల్లడమేనని, మావోయిస్టు లొంగుబాటు వాళ్ళ విజ్ఞతకే వదిలేస్తున్నాం కానీ,తుపాకీ గొట్టం ద్వారానే పీడితుల రాజ్యం నిర్మిస్తామని, పార్టీ,ప్రజల ఆయుధాలను ,ప్రజల సొత్తును ప్రజలకివకుండా,అన్నల దుస్తులు ధరించి, ప్రజల ఆయుధాలను రాజ్యానికి ఇవ్వడం ఏమిటి?,భారత రాజ్యాంగమే పనికి రానిది ఇది కేవలం పెట్టుబడి దార్ల విష పిటిక అన్న వారు ,నేడు అన్నల డ్రెస్ లో ఉండి, రాజ్యంగా పుస్తకాలను పుచ్చుకోవడం ఏమిటి ఈ 40 సంవత్సరాలు, మీతో ఎంతో మంది కామ్రేడ్,తోటి విప్లవ సంస్థలు,ప్రగతిశీల అభ్యుదయ,కవులు,రచయితలకు, అన్యోన్య త్యాగాల బాటలో ప్రయాణిస్తూ నేలకొరిగిన అమర వీరుల కుటునీ బలకు మీరు సమాధానం చెప్పాలి, చరిత్ర నిర్మాతలు ప్రజలే,అంతిమవిజయం ప్రజలే కావున మీరు ఎవరి పక్షము తెలుపాలని సీపీఐ ( ఎమ్ ఎల్) చంద్ర పుల్లారెడ్డి పార్టీ జాతీయ కార్యదర్శి మల్లేపల్లి ప్రభాకర్ కోరడమైనది

## డేటా సెంటర్లకు ఏపీలో అపారమైన అవకాశాలు

-మొదటిపేజీ తరువాయి

ప్రతినిధులకు సీఎం సూచించారు. యూఏఈ %-%ఏపీ పారిశ్రామిక బంధం ధృఢంగా ఉండేలా చూడాలని సూచించారు. ఇప్పటికే భారతదేశంలో పెట్టుబడులు పెట్టడానికి యూఏఈ దేశాలకు చెందిన వివిధ సంస్థలు ముందుకు వచ్చిన నేపథ్యంలో ఏపీలో ఉన్న అవకాశాలను ఆయా దేశాల్లోని కంపెనీలకు వివరించాలని చెప్పారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం వేగంగా అనుమతులు ఇస్తోందని అన్నారు. నవంబరు 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో సీఐఐతో కలిసి భాగస్వామ్య సదస్సు నిర్వహిస్తున్నామని... యూఏఈలోని వివిధ సంస్థలను ఆ సదస్సుకు ఆహ్వానిస్తున్నామని దుబాయిలోని భారత ఎంబసీ ప్రతినిధులకు సీఎం తెలిపారు. ప్రధాని మోదీ చొరవ వల్లే దేశంలో చాలా మార్పులు వచ్చాయని.. భారత్ ను పెద్ద ఎత్తున ఆయన ప్రమోట్ చేస్తున్నారని అన్నారు. రెండు దేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడులు పెరగడానికి ప్రధాని చేస్తున్న కృషే కారణమని ముఖ్యమంత్రి తెలిపారు. ట్రేడ్ అండ్ టెక్నాలజీ రంగంలో భారత్ దేశానికి యూఏఈ భాగస్వామిగా ఉందని దుబాయ్‌లోని కాన్సులేట్ జనరల్ సతీష్ కుమార్ శివన్ వివరించారు. ఇరుదేశాల పరస్పర పెట్టుబడులతో బంధం మరింత బలపడిందని సీఎంకు వివరించారు. మూడేళ్లలో 50 శాతం మేర ఇరుదేశాల మధ్య వాణిజ్యం పెరిగిందని తెలిపారు. ప్రస్తుతం యూఏఈ టెక్నాలజీ రంగంపై ఎక్కువగా వ్యయం చేస్తోందని భారత్ నుంచి వచ్చే నిపుణులకు భారీ ఎత్తున అవకాశాలు ఉన్నాయని సీఎంకు వివరించారు. ప్రస్తుతం యూఏఈ నాన్ ఆయిల్ ఎకానమీ వైపుగా దష్టి పెట్టిందని తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై యూఏఈ 2017లోనే ఓ మంత్రిత్వశాఖను ఏర్పాటు చేసిందని సీఎంకు సతీష్ కుమార్ శివన్ తెలిపారు. మరోవైపు యూఏఈలో 23 బిలియన్ డాలర్ల పెట్టుబడులు భారత్ పెట్టిందని ఇందులో 50 శాతం గత ముడేళ్లలో వచ్చినవేనని యూఏఈలోని డిప్యూటీ చీఫ్ ఆఫ్ మిషన్ ఏ.అమర్నాథ్ తెలిపారు. భారత్ లోని విద్య వైద్య రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు యూఏఈ ఆసక్తి చూపుతోందని వివరించారు. గ్రీన్ ఎనర్జీ, ఫుడ్ పార్క్ లోనూ యూఏఈ నుంచి పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందని అమర్నాథ్ తెలిపారు. ఈ సమావేశంలో మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి, టీజీ భరత్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

సీఎంకు సాదర స్వాగతం

దుబాయ్‌లోని అంతర్జాతీయ స్థాయి సంస్థలకు అవసరమైన టెక్నాలజీ నిపుణులను అందించేందుకు ఏపీ సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి చెప్పారు. యూఏఈలో తెలుగువాళ్లు ఉన్నారని...వారికి అవసరమైన సహకారాన్ని అందించాలని ఎంబసీ ప్రతినిధులను సీఎం చంద్రబాబు కోరారు. దుబాయ్ లో తన పర్యటన చివరి రోజున తెలుగు డయాస్పోరా కార్యక్రమం నిర్వహించనున్నట్టు సీఎం చంద్రబాబు చెప్పారు. అంతకు ముందు హైదరాబాద్ నుంచి దుబాయ్ కు చేరుకున్న సీఎం చంద్రబాబు నాయుడుకు స్థానిక తెలుగు ప్రజలు విమానాశ్రయానికి వచ్చి ఘనంగా స్వాగతం పలికారు.

## కర్ణాటకలో మారుతున్న రాజకీయాలు

-మొదటిపేజీ తరువాయి

సతీశ్ ఝుర్కిహోళి అర్హుడంటూ సీఎం మార్పుపై సంకేతాలిచ్చారు. దీంతో ఇది కాస్తా తీవ్ర చర్చనీయాంశమైంది. బెళగావి జిల్లాలో బుధవారం జరిగిన ఓ కార్యక్రమంలో యతీంద్ర సిద్ధరామయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "రాజకీయాల్లో మా నాన్న చివరి దశలో ఉన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో బలమైన, ప్రగతిశీల భావజాలం ఉన్న నాయకుడు ఆయనకు కావాలి. అలాంటి నాయకుడికి సిద్ధరామయ్య మార్గదర్శిగా ఉంటారు కూడా. సతీశ్ ఝుర్కిహోళికి ఆ లక్షణాలు ఉన్నాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకత్వాన్ని నడిపించేందుకు ఆయన సరైన వ్యక్తి. పెద్ద బాధ్యతలు అందుకునేందుకు సిద్ధంగా ఉండండి" అని యతీంద్రవ్యాఖ్యానించారు. నేను ఎవరికీ జవాబు చెప్పనక్కర్లేదు: కిరణ్ మజుందార్ షా పోస్ట్ వైరల్ అవుతోంది. దీంతో ఆయన వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. రాష్ట్రంలో సీఎం మార్పును ఉద్దేశించే ఆయన ఇలా మాట్లాడి ఉంటారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అయితే, సిద్ధరామయ్య తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్ పగ్గాలు చేపడుతారనే ప్రచారం వేళ సతీశ్ పేరు తెరపైకి రావడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ పరిణామాలపై కాంగ్రెస్ పార్టీ గానీ.. సిద్ధరామయ్య గానీ ఇంకా స్పందించలేదు. రెండున్నరేళ్ల అనంతరం ముఖ్యమంత్రి పీఠంలో మార్పు ఉంటుందని కాంగ్రెస్‌అధికారంలో వచ్చినప్పటినుంచి ప్రచారం జరుగుతోంది. ఆ పార్టీ ఎమ్మెల్యేలు కూడా దాన్నే విశ్వసిస్తున్నారు. ఈక్రమంలోనే ఇటీవల పలువురు ఎమ్మెల్యేలు, కార్యకర్తలు బహిరంగంగానే దీనిపై వ్యాఖ్యలు చేశారు. దీంతో రాజకీయం రసవత్తరంగా మారింది. ఐదేళ్లు తానే ముఖ్యమంత్రినని ప్రస్తుత సీఎం సిద్ధరామయ్య చెబుతున్నా.. తన చేతుల్లో ఏమీ లేదని డీకే శివకుమార్ అంటున్నా దీనిపై ఇప్పటికీ పలు ఊహాగానాలు వినిపిస్తూనే ఉన్నాయి. అయితే, సిద్ధరామయ్యను గద్దె దించితే పార్టీ రెండుగా చీలిపోతుందని అధిష్ఠానం భయపడుతోంది. ఈ పరిణామాల వేళ హైకమాండ్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనేది ఆసక్తికరంగా మారింది.

## మైనర్ బాలికపై అత్యాచారయత్నం

-మొదటిపేజీ తరువాయి

బుధవారం సోషల్ మీడియాలో దుమారం రేగింది. దీనిపై తక్షణమే స్పందించిన మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ కాకినాడ జిల్లా ఎస్పీతో ఫోన్ లో మాట్లాడారు. ఆ కీచకుడి భరతం పట్టాలని కోరారు. ఈ ఉదంతంపై కమిషన్ సుమోటోగా కేసును స్వీకరిస్తున్నట్లు కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ చెప్పారు. కేసు దర్యాప్తును వేగవంతంగా నిర్వహించాలని, నిందితుడిపై పోక్సో చట్టం కింద కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మైనర్ బాలికలపై ఇలాంటి హేయమైన చర్యలకు పాల్పడిన ఏ స్థాయి వారైనా వదలకుండా కఠినంగా శిక్షించాల్సిందేనని చెప్పారు. బాధిత బాలికకు తక్షణ రక్షణ, వైద్య సహాయం, చట్టపరమైన మద్దతు అందించేందుకు జిల్లా కలెక్టర్ కార్యాలయం, చైల్డ్ వెల్ఫేర్ కమిటీకి ఆదేశాలు జారీ చేశారు. ఘటనపై పూర్తి నివేదికను 48 గంటల్లోగా కమిషన్‌కు సమర్పించాలంటూ జిల్లా పోలీసు శాఖకు నోటీసు జారీ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా గురుకుల పాఠశాలల్లో భద్రతా చర్యలను కఠినతరం చేయాలని రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ విద్యాసంస్థల సొసైటీ(అ్ర గిఖఉఐ )కు లేఖల ద్వారా సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా రాయపాటి శైలజ మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలు, బాలికల భద్రతకు విరుద్ధమైన ఏ చర్యలైనా కమిషన్ సహించదని, నిందితులకు కఠినమైన శిక్ష విధించేలా న్యాయ ప్రక్రియను పర్యవేక్షిస్తామని ఆమె స్పష్టం చేశారు.

## మంత్రి కొండ సురేఖ వల్ల కాంగ్రెస్ పార్టీకి నష్టం

### గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి

**వరంగల్ :** మంత్రి కొండ సురేఖ వల్ల కాంగ్రెస్ పార్టీకి నష్టం అని గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి అన్నారు బుదవారం మీడియా తో మాట్లాడుతూ మంత్రి కూతురు సుస్మిత పటేల్ సీఎంపై వేము నరేందర్ రెడ్డి పై చేసిన వ్యాఖ్యలనును ఆయన తీవ్రంగా ఖండించారు. వేమునరేందర్ రెడ్డి ఈస్ట్ లో పోటీ చేయలేదు వెస్ట్ లో పోటీ చేసినారు వేం నరేందర్ రెడ్డి వరంగల్ సికేం హాస్పిటల్లో జన్మించినాడు అతనికి 50 సంవత్సరాలు వరంగల్ లో ఇల్లు ఉన్నది వారి తల్లిదండ్రులు తూర్పులో సంబంధాలు ఉన్నాయి సీఎం మంత్రి కొండా సురేఖకు సహకరించడం లేదా అనడం విడ్డూరంగా ఉందన్నారు. కొండల్ రెడ్డి తిరుపతిరెడ్డి ప్రోటోకాల్ ప్రకారం సీఎం తమ్ములకు గన్మెన్లు ఉంటే తప్పులేదు ఎక్స్ ఎమ్మెల్సీ త్రీ ప్లస్ త్రీ గన్మెన్లు సీఎం కనిపించలేదా సుమంత్ మంత్రి ఇంట్లో ఉంటే పోలీసులు అరెస్టు చేయడానికి వెళ్ళినప్పుడు పోలీసులు ఉండగా మంత్రి సుమంత్ మీడియా సాక్షిగా తన కారులో తీసుకొని వెళ్లడం సుమంత్ ఆగన్ను అది బయటికి తెలియాలని డిమాండ్ చేసారు. ఎప్పుడు వివాదాల్లో ఉండే మంత్రి కొండా సురేఖ వేములవాడ కోడల్ సమ్మక్క సారక్క టెండర్ల విషయంలో భద్రకాళి సభ్యుల విషయంలో నాగార్జున సమంత విషయాలపై కేటీఆర్ మరియు ఎంపీ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలపై వివాదాలు టెంపుల్ ఎమ్మెల్యే నాగరాజ్ తో పరకాలలో పోలీస్ స్టేషన్ లో సిఐ సీట్లో కూర్చొని పంచాయతీ చేయడం కేఎం

# స్కూల్ గేమ్స్ అండర్ - 19 బాలికల కుస్తీ చాంపియన్ చిత్తూరు

**- రెండు మూడు స్థానాలలో తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలు**




**అంకుశం స్పోర్ట్స్ ప్రతినిధి విజయవాడ అక్టోబర్ 22:** ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఏపీఎస్‌జీఎఫ్), సమగ్ర శిక్ష (ఎస్ఎస్), ఎన్టీఆర్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నున్నలోని అశోక ఫంక్షన్ హాల్‌లో నున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిర్వహిస్తున్న మూడు రోజుల 69వ స్కూల్ గేమ్స్ అండర్ - 19 అంతర్ జిల్లాల కుస్తీ పోటీలలో చిత్తూరు జిల్లా బాలికల జట్టు అండర్ - 19 బాలికల ఫ్రీస్టైల్ ఓవరాల్ చాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకుంది. మూడు బంగారు, రెండు రజత, ఒక కాంస్య పతకంతో చిత్తూరు జిల్లా జట్టు 22 పాయింట్లతో ఓవరాల్ చాంపియన్‌షిప్‌ను సాధించగా, 17 పాయింట్లతో తూర్పు గోదావరి రెండోస్థానంలో, పశ్చిమ గోదావరి మూడోస్థానంలో నిలిచాయి. బాలుర, బాలికల విభాగాలలో నిర్వహిస్తున్న ఈ పోటీలకు ఉమ్మడి 13 జిల్లాల నుంచి మొత్తం 350 మంది క్రీడాకారులు, కోచ్‌లు, మేనేజర్లు హాజరయ్యారు. ఉత్సాహభరితంగా సాగుతున్న పోటీలలో బుధవారం బాలికల విభాగం పోటీలు ముగిశాయి. దీంతో వ్యక్తిగత బంగారు, రజత, కాంస్య పతకాలతోపాటు ఓవరాల్ చాంపియన్‌షిప్ ట్రోఫీని నున్న ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పీఏసీఎస్) అధ్యక్షుడు కలకోటి శ్రీనివాస రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రతిభావంతులైన రెజ్లర్లకు ఆతిథ్యం ఇవ్వడం ఎంతో గర్వకారణమన్నారు. తమ జడ్పీహెచ్ పాఠశాల విద్యార్థులు చదువులోనే కాకుండా క్రీడలలో కూడా రాణించడానికి ప్రోత్సహిస్తుందని, జాతీయ స్థాయిలో పతక విజేతలు ట్రిపుల్ ఐటీ వంటి ప్రతిష్టాత్మక సంస్థలలో సీట్లు పొందడంతోపాటు ప్రభుత్వ ఉద్యోగాలు పొందే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సూరపనేని రవి ప్రసాద్, టోర్నమెంట్ పరిశీలకుడు చిటికిన రమేష్, ఆంధ్రప్రదేశ్ రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు జీ. భూషణం, ఆర్గనైజింగ్ సెక్రటరీ టీ శ్రీ లత , పోటీల సాంకేతిక అధికారి పి ఆనంద్, సీనియర్ ఫిజికల్ డైరెక్టర్లు టీ విజయ వర్మ, ఎస్ రమేష్, ఎంవి సత్య ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలకు పుస్తకాల వితరణ

**- డా. జూటూరి షరీఫ్ కు ప్రశంసలు**



**అంకుశం న్యూస్ అనంతపురము, అక్టోబర్ 22 :**ద్విభాషా కవి డా. జూటూరి షరీఫ్ రాసిన "చెట్టు" వచన కవిత్వ పుస్తకాలను పలు గ్రంథాలయాలకు ఉచితంగా అందజేశారు. బుధవారం జిల్లా కేంద్ర గ్రంథాలయం, మహిళ, బాలల గ్రంథాలయాలకు ఆయన స్వయంగా బహుకరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ లైబ్రేరియన్ కమ్మన్న, అసిస్టెంట్ లైబ్రేరియన్ గోవిందు, మహిళా గ్రంథాలయ అధికారి శ్రీపతి లకు షరీఫ్ పుస్తక వితరణ చేశారు. అనంతరం విశ్రాంత ప్రధానోపాధ్యాయులు పండిట్ రియాజుద్దీన్ అహ్మద్, సాహిత్య భారతి వ్యవస్థాపకులు గుంటి మురళీకృష్ణ తదితరులు మాట్లాడారు. రాయలసీమ ఆధునిక సాహిత్యంలో వచనశతకం రాసిన తొలికవి డాక్టర్ జూటూరి షరీఫ్ అని పేర్కొన్నారు. ఆయన రచించిన "చెట్టు" వచన శతకం ఎంతో వినూత్నమన్నారు. రాయలసీమలో వచన శతకం రాసిన వారిలో జూటూరు షరీఫ్ మొదటివాడన్నారు. పర్యావరణ విధ్వంసాన్ని దృష్టిలో పెట్టుకొని రాసిన కావ్యమని, తన కావ్యం ద్వారా ప్రజలలో పర్యావరణ చైతన్యాన్ని జూటూరు షరీఫ్ నింపాడని చెప్పారు. పర్యావరణ కవిత్వంలో జూటూరు షరీఫ్ రచించిన చెట్టు వచన శతకం మైలురాయి వంటిదన్నారు. చెట్టును కేంద్రంగా చేసుకొని ప్రభావశీలంగా, కవితాత్మకంగా వచన శతకం రాయడం అభినందనీయమన్నారు. అనంతరం జూటూరు షరీఫ్ ను పలువురు పాఠకులు, సాహితీ మిత్రులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాల సిబ్బంది ప్రవల్లిక, ముత్యాలమ్మ, శివమ్మ, శిరీష, ఉజ్జీనేశ్వరి తదితరులు పాల్గొన్నారు. కాగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ పరిషత్ పూర్వ సభ్యులు, శ్రీశ్రీ కళావేదిక రాష్ట్ర అధ్యక్షులు గుత్తా హరి సర్వోత్తమ నాయుడు ప్రత్యేకంగా షరీఫ్ ను అభినందించారు. సామాజిక ప్రయోజనాలను చేకూర్చే పుస్తకాలను గ్రంథాలయాలకు ఉచితంగా అందించి, పాఠకులు, ప్రజలకు స్ఫూర్తినివ్వడం ప్రశంసనీయమన్నారు

# రాష్ట్రంలో హత్యలను కూడా కులాల వారిగా విభజిస్తారా

**- రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి జరిగిన హత్యలకు కూడా ,లక్ష్మీ నాయుడు కుటుంబంకు ఇచ్చిన పరిహారం ఇవ్వండి.**

**- హత్యలను కూడా కులాల వారీగా చూడ వద్దు!**

**- డా. పోతుల నాగరాజు విజ్ఞప్తి.**




**అంకుశం న్యూస్ అనంతపురం అక్టోబర్ 22:** రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రాజకీయ హత్యలను ఇటీవల జరుగుతున్న హత్యలను కులాల వారిగా విభజించి చూడడం దుర్మార్గమైన చర్య అని ఇది మంచి సంప్రదాయం కాదని ప్రభుత్వం అందరికీ సమానంగానే నష్టపరిహారం ఇవ్వాలి సమానంగా చూడాలి అని రిజర్వేషన్ పరిరక్షణ సమితి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ పోతుల నాగరాజు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కోరారు రాష్ట్రములో ప్రజలకు శాంతి భద్రతలు కల్పించి వారి ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ కల్పించే బాధ్యత ప్రభుత్వందే. అని పోతుల నాగరాజు సూచించారు. అది ఎవరు అధికారంలో ఉన్న చేయవలసిన బాధ్యత. కానీ జరుగుతున్న, జరిగిన రాజకీయ హత్యలు కావచ్చు, ఫ్యాక్షన్ హత్యలు కావచ్చు, వ్యక్తి గత గొడవ కావచ్చు, ఆర్థిక లావా ధీవిలు కావచ్చు, ఇతర సమస్య ల వలన కావచ్చు ఇప్పటి వరకు రాష్ట్రము లో అనేక మంది హత్యలు వలన ప్రాణాలు కోల్పోయి వారి కుటుంబం రోడ్డున పడ్డాయి. ఇది ఒక రకంగా చుస్తే ప్రభుత్వం శాంతి భద్రతల పై చూపించే శ్రద్ధ ఎంత ఉంది అన్నది కనిపిస్తుంది. అని పోతుల నాగరాజు అన్నారు. ఇలాంటి హత్యలు ఎక్కువగా దళితుల, బలహీన వర్గాల.,గిరిజన, మైనారిటీ కుటుంబంకు చెందిన వారు ఉన్నారు. అదేవిదంగా అధికార, ప్రతిపక్ష పార్టీ ల అధినేతల కులాలకు చెందిన వారు కూడా ఉన్నారు. కానీ ప్రజలను కులాలకు, మతాలకు అతీతంగా చూడ వలసిన పాలకులు చావు ను కూడా కులాల వారీగా చూడడం, స్పందన కూడా కులాల వారీగా చూసి స్పందించడము, ఇచ్చే నష్ట పరిహారం కూడా కులాల వారీగా చూసి ఇవ్వడం అనేది చాలా బాధాకరం, ఇది రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా పాలనా చేయడం ప్రజాస్వామ్యంకే అవమానకరంగా మేము భావిస్తున్నాము. డాక్టర్ పోతుల నాగరాజు అన్నారు

## ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

**- ప్రయాణాలను వాయిదా వేసుకోవాలి**

**- ప్రాణ, ఆస్తి నష్టాలు లేకుండా తగిన జాగ్రత్తతో వ్యవహరించాలి**

**- జిల్లా కలెక్టర్ ఏ.శ్యాం ప్రసాద్**



**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి, అక్టోబరు 22:** బంగాళాఖాతంలోని తీవ్ర అల్పపీడనం వాయుగుండంగా బలపడనున్న నేపథ్యంలో రాయలసీమలో.. ముఖ్యంగా సత్య సాయి జిల్లాలో ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు కురవనున్నట్లు ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరికలు జారీ చేసిందని... ఇందుకు సంబంధించి అధికారులందరూ 24/7 ప్రకారం అప్రమత్తతతో ఉండాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోని తన చాంబర్లో... మోస్తారు నుంచి భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ సూచనల మేరకు తీసుకోవాల్సిన ముందస్తు ఏర్పాట్లపై రెవిన్యూ మరియు ఇరిగేషన్ అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అల్పపీడన ద్రోణి ప్రభావంతో అధికంగా వర్షాలు కురుస్తున్నందున జిల్లాలలో తగిన ప్రణాళికలతో ముందస్తు ఏర్పాట్లను పటిష్టంగా చేసుకోవాలన్నారు. వర్షాల వల్ల జిల్లాలో ఎలాంటి ప్రాణ, పశు, ఆస్తి నష్టాలు కలుగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైన చోట ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. ప్రయాణాలను వాయిదా వేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ఇన్చార్జి డిఆర్ఓ సూర్యనారాయణ రెడ్డి, ఇరిగేషన్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అండగా ఉండాలి

**- అమలవుతున్న పథకాలు, కార్యక్రమాలపై విస్తృతంగా శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలి**

**- : రైతులకు అవసరమైన , నూతన సాంకేతికతను తెలియజేయండి**

**- జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**



**అంకుశం న్యూస్ అనంతపురం, అక్టోబర్ 22 :** అనంతపురం జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో వ్యవసాయ అధికారులు నిత్యం రైతులకు అందుబాటులో ఉంటూవ్యవసాయ అనుబంధ రంగాలలో అమలవుతున్న పథకాలు, కార్యక్రమాలపై రైతులకు విస్తృతంగా శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో వ్యవసాయ, అనుబంధ రంగాల అధికారులతో జిల్లా కలెక్టర్ నెలవారి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ మాట్లాడుతూ వ్యవసాయ, ఉద్యాన అనుబంధ శాఖల అధికారులు వీలైనంతవరకు ఆత్మ అధికారులతో సమన్వయం చేసుకొని రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఇప్పటికే నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాలను మరింత పెంచాలని, రైతులకు వ్యవసాయ మరియు అనుబంధ శాఖల పరిధిలో అమలవుతున్న పథకాలను చేరవేసేందుకు అవగాహన కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించాలని, ఇందులో రైతులకు కలిగే సందేహాలను నివృత్తి చేయడం, నూతన సాంకేతికతను ఆయా శాఖల అధికారులు తెలియజేయడం చేయాలన్నారు. శిక్షణ కార్యక్రమాలకు ఆత్మ పిడి నోడల్ అధికారిగా ఉండాలని, ఆయా శాఖల అధికారులతో మానిటర్ చేస్తూ షెడ్యూల్ ని ప్రాపర్ గా సిద్ధం చేయాలని, శిక్షణ కార్యక్రమాల్లో వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక, పట్టుపరిశ్రమ, ఫిషరీస్ లాంటి అన్ని శాఖల అధికారులు పాల్గొనాలన్నారు. శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి వాటి ఫీడ్బ్యాక్, ఫోటోలను క్యాప్చర్ చేయడం చేయాలన్నారు. ఆయా శాఖల జిల్లా అధికారులు ఆత్మ పిడితో మాట్లాడి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని, ఇందుకోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, అందులో ఆయా శాఖల నుంచి ఒక్కో అధికారిని నియమించాలని, క్షేత్రస్థాయిలో జరిగే కార్యక్రమాలను కంట్రోల్ రూమ్ నుంచి మానిటర్ చేయాలన్నారు.

- యూరియా పంపిణీకి సంబంధించి అవసరం ఉన్న చోట సరఫరా చేసి పంపిణీ చేయాలన్నారు. ప్రస్తుతానికి యూరియా నిల్వలకు ఇబ్బంది లేదని, రాబోయే కాలంలో ఇబ్బంది లేకుండా చూడాలని, ప్రతిరోజు మండల వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేయాలన్నారు. ఎక్కడైనా సమస్య ఉందని అనిపిస్తే ముందుగానే తెలియజేయాలన్నారు. ఈపంట నమోదుకు సంబంధించి సర్వేని గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. అనంత హార్టికల్చర్ కాంక్లేవ్ కార్యక్రమంలో కొన్ని కంపెనీలు ఎంఓయులు చేసుకోవడం జరిగిందని, ఆయా కంపెనీలతో నెలకు ఒకసారి మాట్లాడాలని, ఎంఓయుల మేరకు కంపెనీలు పని చేసేలా చూడాలని, ఆయా కంపెనీలకు ప్రభుత్వం నుంచి అవసరమైన సహకారం అందిస్తామని తెలియజేయాలన్నారు.

- ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఉమాదేవి, ఏపీఎంఐపి పిడి రఘునాథరెడ్డి, మార్క్ఫెడ్ డిఎం పెన్నేశ్వరి, ప్రకృతి వ్యవసాయం డీపీఎం లక్ష్మానాయక్, మార్కెటింగ్ ఏడి రాఘవేంద్ర కుమార్, డిసిఓ అరుణ కుమారి, ఆత్మా పీడీ పద్మలత, ఫిషిరీష్ డిడి చంద్రశేఖర్ రెడ్డి, ఎల్డిఎం నరేష్ రెడ్డి, నాబార్డ్ ఏజీఎం అనురాధ, జడ్పీ సీఈవో శివశంకర్, డిఆర్డీఏ పిడి శైలజ, కెవికె శాస్త్రవేత్త మల్లేశ్వరి, పశుసంవర్ధక శాఖ జెడి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గర్భస్థ పిండ నిర్ధారణ చట్టం పకడ్బందీగా అమలు చేయాలి...

**- ఆర్ డి ఓ కేశవ నాయుడు**




**అంకుశం న్యూస్ అనంతపురం, అక్టోబర్ 22:** జిల్లా వ్యాప్తంగా గర్భస్థ లింగ నిర్ధారణ చట్టాన్ని వైద్యశాఖ అధికారులు పకడ్బందీగా అమలు చేయాలని అనంతపురం రెవెన్యూ డివిజన్ అధికారి కేశవ నాయుడు ఆదేశించారు.గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టంపై అమలు పై స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో అనంత పురం డివిజన్ స్థాయి సమీక్ష సమావేశం ఆర్డిఓ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి పి. సి. మరియు పి ఎన్ డి టి యాక్ట్ కమిటీ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్ డి ఓ కేశవ నాయుడు మాట్లాడుతూ జిల్లాలోని అన్నీ ప్రైవేట్ ఆసుపత్రుల పై ప్రత్యేక నిఘా ఉంచి లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించే వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా టీనేజ్ ప్రెగ్నెన్సీ పై చేపడుతున్న చర్యలపై ఆరా తీశారు. అనంతరం డెమో నాగరాజు మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పి. హెచ్.సి ల లో మరియు ఏరియా ఆసుపత్రులలో ఆడపిల్లల ప్రాముఖ్యత తెలిపే అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు . ఈ సందర్భంగా సమావేశంలో ఐ సి డి ఎస్ మరియు వైద్య ఆరోగ్యశాఖ లు సంయుక్తంగా ఇంటింటికి వెళ్లిబాల్యవివాహాల నివారణ పై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించారు. అలాగే స్కానింగ్ సెంటర్ ల పై ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాలని తీర్మానించారు. డ్రగ్స్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో గర్భవిచిన్న మాత్రలు అమ్మకం జరుపుతున్న మూడు దుకాణాలకు నోటీసులు ఇవ్వడం జరిగిందని సమంత శాఖ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఈ ఈ ఓ త్యాగరాజు మరియు పీడియాటిషన్ హెచ్ ఓ డి డా. రవికుమార్ ,గైనకాలజిస్ట్ డా. రేణుక ,పెథాలజిస్ట్ డా. శ్రీధర్, డా. దుర్గేష్ , కే. శాంతలాల్ ,సిఐ , రెడ్ సంస్థ భానుజా ,ఐసిడిఎస్ సంధ్యారాణి, ఎపిఆర్ఓ ఫక్రుద్దీన్,డిప్యూటీహెచ్ఈవోలు, విజయ భాస్కర్, వెంకటేష్, కిరణ్, డిఇఓ శ్రీకాంత్, మానిటరింగ్ కన్సల్టెంట్ ఆషారాణి పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణలో కఠినంగా ఉండండి

**- ఫ్యాక్షన్ గ్రామాలపై ప్రత్యేక నిఘ ఉంచాలి**

**- రోడ్డు ప్రమాదాలు జరగకుండా చూడాలి**

**- అనంత జిల్లా ఎస్పీ పి జగదీష్**

**- పామిడి యు.పి.ఎస్ పోలీసు స్టేషన్ ను వార్షిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ పి.జగదీష్**

**- పోలీసుస్టేషన్, రికార్డుల నిర్వహణపై లోతుగా పరిశీలన...గ్రేవ్ & నాన్ గ్రేవ్ కేసుల సమీక్ష**





**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం అక్టోబర్ 22:** శాంతి భద్రత పరిరక్షణలో కఠినంగా ఉండాలని ప్యాక్షన్ గ్రామాలపై ప్రత్యేక నిఘ ఉంచాలని వైట్ కాలర్ నేరాలు పాల్పడే వారి పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని మట్కా క్రికెట్ బెట్టింగ్ లాంటి వాటిపై ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని అనంతపురం జిల్లా ఎస్పీ పి జగదీష్ పోలీస్ అధికారులు ఆదేశించారు. అనంతపురం జిల్లా పామిడి యు.పి.ఎస్ పోలీసు స్టేషన్ ను బుధవారం జిల్లా ఎస్పీ పి.జగదీష్ వార్షిక తనిఖీ చేశారు. పోలీసు స్టేషన్ , పరిసరాలను సందర్శించి పోలీసుస్టేషన్ నిర్వహణ మరియు రికార్డుల నిర్వహణపై లోతుగా పరిశీలించారు. విధుల్లో భాగంగా పోలీసులు మెయింటేన్ చేసే ప్రతీ రికార్డును సమీక్షించారు. అనంతరం పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాల్లోని పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. శాంతిభద్రతల పరిరక్షణ, మహిళా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఫ్యాక్షన్ గ్రామాల్లో ప్రత్యేక నిఘా వేయాలన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు కృషి చేయాలన్నారు. అక్రమ మద్యం, ఇసుక... మట్కా, గుట్కా, పేకాట, క్రికెట్ బెట్టింగ్ , తదితర చట్ట వ్యతిరేక కార్యకలాపాల నియంత్రణకు గట్టిగా పని చేయాలన్నారు. అవినీతికి తావులేకుండా అంకితబావంతో ప్రజలకు సేవ చేయాలన్నారు. ఈ వార్షిక తనిఖీలో జిల్లా ఎస్పీతో పాటు గుంతకల్లు డీఎస్పీ ఏ.శ్రీనివాస్, పామిడి సి.ఐ యుగంధర్, ఎస్పీ సీసీ ఆంజనేయ ప్రసాద్ ఉన్నారు.

## బిజెపి రాష్ట్ర పదాధికారుల సమావేశంలో పాల్గొన్న అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి.



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ అక్టోబర్ 22:** విజయవాడలో బిజెపి రాష్ట్ర పదాధికారుల సమావేశంలో పాల్గొన్ని,క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం ,క్షేత్ర స్థాయిలో పార్టీ నిర్వహించవలసిన కార్యక్రమాల గురించి కార్యాచరణపై చర్చి%శీ%చిన వారిలో అనపర్తి శాసనసభ్యులు శ్రీ నల్లమిల్లి రామకృష్ణారెడ్డి , రాష్ట్ర బిజెపి అధ్యక్షులు శ్రీ పి.వి.ఎన్ మాధవ్ , కేంద్ర భారీ పరిశ్రమలు ఉక్కు శాఖ సహాయ మంత్రివర్యులు శ్రీ భూపతిరాజు శ్రీనివాస్ శర్మ , రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రివర్యులు జాతీయ కార్యదర్శి శ్రీ సత్య కుమార్ యాదవ్ , రాజమండ్రి పార్లమెంట్ సభ్యులు మాజీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీమతి దగ్గుబాటి పురందరేశ్వరి , ఎమ్మెల్సీజాతీయ కార్యవర్గ సభ్యులు శ్రీ సోము వీర్రాజు , రాజ్యసభ సభ్యులు శ్రీ పాక సత్యనారాయణ ,బిజెపి ఎమ్మెల్యేలు,రాష్ట్ర పదాధికారులు పాల్గొన్నారు

## రాష్ట్ర వైసిపీ నేతకు ఘనంగా సన్మానం!

**అంకుశం న్యూస్ ధర్మవరం అక్టోబర్ 22:** రాష్ట్ర ఎస్ ఆర్ సి పి కాంగ్రెస్ సంయుక్త కార్యదర్శి గా నియమించబడిన ధర్మవరం వైసి పి నాయకులు గోరకాటి పురుషోత్తం రెడ్డి ని రూరల్ వైసి పి నాయకులు చెలిమి రామయ్య సత్కరించడం జరిగింది. రాష్ట్ర వైసిపీ అధినేత, మాజీ ముఖ్య మంత్రి వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట రామిరెడ్డి ఆధ్వర్యంలో ధర్మవరం నియోజకవర్గం వ్యాప్తంగా వై సి పి పార్టీ అభివృద్ధి కోసం అందరూ కృషి చేయాలని గోరకాటి పురుషోత్తం రెడ్డి ఈ సందర్భంగా వై సిపీ కార్యకర్తలను నాయకులని కోరారు.



# ప్రకాశం జిల్లాలోభారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం

- జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి:
- ప్రకాశం జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు.,

**అంకుశం న్యూస్ ప్రకాశం అక్టోబర్ 22:** జిల్లాలో వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో, ఏవైనా అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు తక్షణ స్పందన ఇవ్వడానికి జిల్లా పోలీసు శాఖ పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉందని జిల్లా ఎస్పీ గారు తెలిపారు. ఇందుకోసం ప్రత్యేక బృందాలు మరియు పోలీస్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయటం జరిగిందని, అవి 24/7 అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు."
నదులు, వాగులు, వంకలు, చెరువుల వద్ద ప్రమాద సూచన ప్రాంతాల్లో పికెట్స్ ఏర్పాటు చేయాలని, రాత్రి పూట కూడా నిరంతర గస్తీ నిర్వహించాలని సంబంధిత పోలీస్ అధికారులను ఆదేశించారు.వరదల తీవ్రత, నష్టం, రహదారుల్లో ఏర్పడిన చీలికలు, ప్రజలు చిక్కుకుపోయిన ప్రాంతాలు మరియు సహాయక చర్యల స్థితిని అంచనా వేయడానికి అవసరమైన ప్రాంతాల్లో డ్రోన్ సేవలను సిద్ధంగా ఉంచాలని అధికారులను జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశించారు.లోతట్టు ప్రాంతాలు, నదీ పరివాహక ప్రాంతాల్లోని ప్రజలను అప్రమత్తం చేయాలని, అవసరమైనచోట సహాయక శిబిరాలు, పునరావాస కేంద్రాలు గుర్తించి ప్రజల భద్రత కోసం చర్యలు చేపట్టాలని ఎస్పీ హర్షవర్ధన్ రాజుసూచించారు. లోతట్టు ప్రాంతాల నుండి సమన్వయంతో కూడిన సహాయం మరియు తరలింపు చర్యలు చేపట్టేందుకు రెవెన్యూ, మత్స్య, R&B, పంచాయతీ రాజ్, నీటిపారుదల, విద్యుత్ మరియు ఇతర సంబంధిత విభాగాల అధికారులతో సమన్వయం కొనసాగించాలి.వ్యవసాయ పనులకు వెళ్లే సమయంలో ప్రజలు చెట్ల కింద ఉండరాదని, అ సమయంలో పిడుగుపాటుకు గురయ్యే అవకాశం ఉందని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు హెచ్చరించారు. సముద్ర తీరం వెంబడి నివసిస్తున్న ప్రజలు రెవెన్యూ మరియు పోలీస్ శాఖ అధికారులు ఇచ్చే సూచనలను పాటించి, అవసరమైతే సురక్షిత ప్రదేశాలకు లేదా తుఫాన్ షెల్టర్ కేంద్రాలకు వెళ్లాలని సూచించారు. ఈదురు గాలులు లేదా వర్షాల కారణంగా రహదారులపై చెట్లు లేదా విద్యుత్ స్తంభాలు కూలిన సందర్భాల్లో వెంటనే సమాచారం అందించి, వాటిని తొలగించే చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్‌కు



అంతరాయం కలగకుండా చూడాలని ఎస్పీ హర్షవర్ధన్ రాజుచెప్పారు.
ఉధృతంగా ప్రవహించే నదులు, వాగులు, వంకల ప్రాంతాల్లో ఈత కొట్టడం, చేపలు పట్టడం వంటి పనులకు ఎవరూ వెళ్లరాదని హెచ్చరించారు. మత్స్యకారులు కూడా ఈ వర్షాల సమయంలో సముద్రంలోకి వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో శిథిలాలను తొలగించడానికి ప్రొక్లెయిన్లు/జెసిబిలను సిద్ధంగా ఉంచాలన్నారు. రెయిన్ కోట్లు, తాళ్లు, అత్యవసర లైట్లు, పవర్ రంపపు కట్టర్లు, బ్యాకప్ విద్యుత్ వనరులు వంటి ముఖ్యమైన పరికరాలను, వరద సహాయ చర్యల కోసం మత్స్యకారులు, ఈతగాళ్ళు ఏర్పాటు చేసుకోవాలి. ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ తమ విధులను నిర్వహించాలని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజుతెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయం కొరకు డయల్ 112కి, పోలీస్ వాట్సాప్ నెంబర్ 9121102266 లేదా సంబంధిత స్థానిక పోలీసు అధికారులకు సమాచారమివ్వాలని జిల్లా ఎస్పీ కోరారు.

# డీజీపీ, డీఐజీ, చేతగానితనంతోనే జెసి ప్రభాకర్ చెలరేగిపోతున్నారు

- ఐపీఎస్ అధికారి దుస్థితి ఈ విధంగా ఉంటే సామాన్యుల పరిస్థితి ఏంటి
- రెడ్‌బుక్ రాజ్యాంగం అమలుతోనే ఇలాంటి పరిస్థితులు
- చంద్రబాబూ.. మీరేం పోలీసుల గౌరవాన్ని పెంచుతారు?
- కూటమి పాలనలో క్షీణించిన శాంతిభద్రతలు
- వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

**అంకుశం ప్రతినిధి అనంతపురం, అక్టోబర్ 22 :** అధికార పార్టీ నేతల అరాచకాలపై వైఎస్ఆర్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జిల్లాలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయన్నారు. తాడిపత్రి ఏఎస్పీ రోహిత్‌కుమార్ చౌదరి పట్ల మునిసిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి వ్యవహరించిన తీరుపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. బుధవారం గుత్తిలో నిర్వహించిన 'రచ్చబండ'లో అనంత మాట్లాడారు. తాడిపత్రిలో అమరవీరుల దినోత్సవం రోజే పోలీసుల సమక్షంలోనే "రేయ్ ఏఎస్పీ.. ఎస్పీ లేకపోతే మీ ఇంట్లోకి దూరేవాడిని" అంటూ జేసీ ప్రభాకర్‌రెడ్డి బెదిరించడాన్ని చూస్తే ఈ ప్రభుత్వంలో సామాన్యులకే కాదు.. చివరకు ఐపీఎస్‌లకూ రక్షణ లేని పరిస్థితి కనిపిస్తోందన్నారు. 24 గంటలు గడిచినా డీజీపీ, డీఐజీ, ఎస్పీ స్పందించలేదంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవాలన్నారు. సాక్షాత్తూ ఏఎస్పీకే



గతిలేకపోతే ఇక సామాన్యుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. పోలీసుల గౌరవాన్ని పెంచుతాం.. అంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు అమరవీరుల దినోత్సవం రోజున ప్రసంగించారని, అదే రోజు తాడిపత్రిలో ఒరేయ్ ఏఎస్పీ అంటుంటే ఇక మీరేం పోలీసుల గౌరవాన్ని పెంచుతారని మండిపడ్డారు. పోలీసులు చట్టప్రకారం నడుచుకోవాలని తాము మొదటి నుంచి చెబుతున్నామని గుర్తు చేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని అమలు చేయకుండా రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేయడం వల్లే ఇలాంటి పరిస్థితి వచ్చిందన్నారు. "డీజీపీ, డీఐజీ, లకు చీమునెత్తురు ఉంటే.. మీరు ఐపీఎస్ హోదాలో ఉన్నామని అనుపించుకోవాలంటే చట్టాన్ని తన పని చేసుకోనివ్వండి. అప్పుడే మీకు గౌరవం పెరుగుతుంది. లేకపోతే సామాన్యులు కూడా మిమ్మల్ని గౌరవించరు" అని అనంత వెంకటరామిరెడ్డి సూచించారు.

**రైలు పట్టాలపై పడుకోబెడతానన్నా కేసు పెట్టరా?**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 16 నెలలుగా అరాచక పాలన సాగుతోందని అనంత వెంకటరామిరెడ్డి మండిపడ్డారు. ఎక్కడ చూసినా దాడులు, దౌర్జన్యాలు జరుగుతున్నాయన్నారు. "భూ కబ్జాలు, కల్తీ మద్యం అమ్మకాలు, ఎటుచూసినా పేకాట క్లబ్బులు.. తోటలు, లాడ్జిల్లోనూ పేకాట రాజ్యమే. పిల్లలపై కూడా అత్యాచారాలు జరుగుతున్నాయి. 9వ తరగతి చదువుతున్న బాలికపై అత్యాచారం చేస్తే చివరకు ఆ బాలిక బిడ్డను ప్రసవించిన పరిస్థితి" అని ఆవేదన వ్యక్తం చేశారు. గుంతకల్లు ఎమ్మెల్యే జర్నలిస్టులను కూడా బెదిరించే స్థాయికి వచ్చారన్నారు. రైలు పట్టాలపై పడుకోబెడతానని బెదిరించినా ఒక్క కేసు నమోదు చేయలేదన్నారు. కానీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తూ ఎవరైనా సోషల్ మీడియాలో పోస్టులు పెడితే మాత్రం కేసులు పెట్టి జైళ్లకు పంపిస్తున్నారని మండిపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికల్లోపు మా పార్టీలోకి రండి.. వైసీపీ తరఫున నామినేషన్ కూడా వేయకూడదని గుంతకల్లు ఎమ్మెల్యే బెదిరిస్తే సీఎం స్థాయి నుంచి ఎస్పీ స్థాయి వరకు ఒక్కరు కూడా మాట్లాడలేదని గుర్తు చేశారు. అనంతపురంలో ఎమ్మెల్యే, ఆయన అనుచరులు భూకబ్జాలకు పాల్పడుతున్నారన్నారు. చివరకు నిందితులను పోలీస్‌స్టేషన్‌కు వచ్చి బయటకు తీసుకెళ్తున్న పరిస్థితులు ఉన్నాయన్నారు. సామాన్యులు, ప్రతిపక్ష పార్టీల నాయకులు ఏదైనా సమస్య వచ్చి స్టేషన్‌కు వెళితే కేసులు కూడా రిజిస్టర్ చేయరని అన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రజల ఆస్తికే కాదు.. కుటుంబ సభ్యులకూ భద్రత లేదని అనంత మండిపడ్డారు.

# అర్హత ఉన్న ప్రతి రైతుకి రుణాలు ఇవ్వండి





- అధికారులకు ఎమ్మెల్యే పరిటాల సునీత
- పిఎసిఎస్ పాలకవర్గం, సంఘ సిబ్బంది, ఏడిసిసి, డీసీఎంఎస్ అధికారులతో సమావేశం
- రైతులందరికీ యూరియా, ఎరువులు అందాలన్న సునీత

**అంకుశం న్యూస్ అనంతపురం అక్టోబర్ 22:** గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వ హయాంలో సొసైటీల పేరుతో తీసుకున్న రుణాల సంగతి తేల్చాలని అధికారులకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. అనంతపురం నగరంలోని ఆర్ కన్వెన్షన్ హాల్లో రాప్తాడు నియోజకవర్గ పిఎసిఎస్ పాలకవర్గం సంఘ సిబ్బంది, ఏడిసిసి బ్యాంకు మేనేజర్లు, సూపర్వైజర్లతో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏడీసీసీ బ్యాంకు చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, సీఈఓ సురేఖ, డీజీఎం రాంప్రసాద్, డీసీఎంఎస్ చైర్మన్ నెట్టెం వెంకటేశులు, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో కేశవరెడ్డి మాట్లాడుతూ ఏడీసీసీ బ్యాంకు తరపున అన్ని వర్గాల వారికి రుణాలు ఇచ్చేందుకు కృషి చేస్తామన్నారు. డీసీఎంఎస్ చైర్మన్ నెట్టెం వెంకటేశులు మాట్లాడుతూ రైతులకు సకాలంలో ఎరువులు, యూరియా అందిస్తున్నామన్నారు. ఎక్కడైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. మరోవైపు ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ కొత్తగా వచ్చిన సొసైటీ చైర్మన్లు, సభ్యులకు ఆమె శుభాకాంక్షలు తెలిపారు. సొసైటీలో మీకు ఇచ్చిన పదవులను రైతులకు మెరుగైన సేవలందించే ఒక మంచి అవకాశం లాగా భావించాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఇష్టానుసారంగా రుణాలు తీసుకున్నారని అసలు భూమిలేని వారు, సభ్యత్వం లేని వారు కూడా రుణాలు తీసుకున్నారన్నారు. వీటిపై అధికారులు సమగ్రమైన విచారణ చేయించాలన్నారు. గత వారం రోజుల నుంచి సమావేశం ఉందని చెప్పినప్పటికీ ఎందుకు సరైన సమాచారంతో రాలేదని ప్రశ్నించారు. అర్హులకు అన్యాయం చేస్తూ పార్టీల పేరుతో రుణాలు ఇచ్చుకుంటూ పోతే సొసైటీల ఉద్దేశం ఎలా నెరవేరుతుందని అన్నారు. ఇకనుంచి ఇలాంటి తప్పులకు అవకాశం ఇవ్వొద్దని సూచించారు. అలాగే గత ప్రభుత్వంలో తీసుకున్న రుణాలు గురించి పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని ఆదేశించారు. అలాగే రుణాలు తీసుకున్న వారి నుంచి రికవరీ కూడా చేయాలన్నారు. ఏడిసిసి బ్యాంకు తరపున రాప్తాడు నియోజకవర్గం పరిధిలోని మూడు మండలాల్లో బ్యాంకులు ఏర్పాటు చేయాలని చైర్మన్ కేశవరెడ్డిని కోరారు. అలాగే ఎక్కువగా రుణాలు వచ్చేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఇటు రైతులకు ఎరువులు, యూరియా సకాలంలో అందేలా చూడాలని డీసీఎంఎస్ చైర్మన్ నెట్టెం వెంకటేష్ కు సూచించారు. తరచూ దీనిపై సమీక్షలు జరిపితే అవసరాలు, సమస్యలు ఏంటన్నది తెలుస్తుందన్నారు. రాప్తాడు పరిధిలో ఆత్మకూరు, రాప్తాడుకు తక్కువగా ఎరువులు వచ్చాయని.. పట్టణ ప్రాంతం ఉన్న అనంతపురం రూరల్ కు ఎక్కువగా ఎరువులు యూరియా వచ్చిందన్నారు. ఇది ఏ విధంగా జరిగిందో ఒకసారి ఆలోచించాలన్నారు ఎప్పటికప్పుడు రైతులకు అవసరమైన ఎరువులు, యూరియా గురించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. ఎక్కడ సమస్య ఉన్నా.. వెంటనే పరిష్కరించే విధంగా చొరవ చూపాలని సూచించారు. ఇకపై నిర్వహించే సమావేశాలకు ప్రతి ఒక్కరు పూర్తిస్థాయి సమాచారంతో రావాలని ఎక్కడైనా నిర్లక్ష్యం ఉంటే చర్యలు తప్పవని ఎమ్మెల్యే పరిటాల సునీత హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షులు దామాజపల్లి నరసింహులు, కనగానపల్లి నెట్టెం వెంకటేశ్వర్లు, రామగిరి ముత్యాలు, యాలేరు కృష్ణమోహన్ చౌదరి, మరూరు గోపాలు, ముట్టాల లింగన్న, బుక్కచెర్ల బ్రహ్మానందరెడ్డి, రాచానపల్లి పాముగాయి రఘు, చియ్యేడు లక్ష్మీనారాయణ, అన్ని సొసైటీల సీఈఓలు, సిబ్బంది, నియోజకవర్గంలోని అన్ని మండలాల పార్టీ కన్వీనర్లు, క్లస్టర్ ఇంచార్జీలు, తెలుగుదేశం పార్టీ నాయకులు రామ్మూర్తి నాయుడు, సుధాకర్ నాయుడు, రంగయ్య, దండు ఓబులేసు, మేకల వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.....

## ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీలు అమలు చేస్తున్నాం..

- : రాష్ట్రానికి మంత్రినైనా ఉరవకొండ నియోజకవర్గం అభివృద్ధికి కూలీగానే మొదటి పనిచేస్తా..
- : రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్






**అంకుశం న్యూస్ అనంతపురం, అక్టోబర్ 22 :** ఉరవకొండ నియోజకవర్గం పరిధిలోని విడపనకల్ మండలం హవళిగి, పాల్తూరు గ్రామాల్లో బుధవారం రూ.7.40 కోట్ల అంచనాతో హవళిగి, పాల్తూరు, జి.మల్లాపురం, కరకముక్కల, చీకలగుర్కి, ఉండబండ, విడపనకల్ మరియు ఇతర గ్రామాలలోని ప్రతి ఇంటికీ త్రాగునీటి సౌకర్యము కల్పించే నూతన పైప్ లైన్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ ఉరవకొండ నియోజకవర్గంలో అభివృద్ధి ఎప్పుడు చేసినా కూడా మీ పయ్యావుల కేశవ్ చేయడం జరిగిందన్నారు. అనంతపురం నుంచి బళ్లారి రోడ్ అయినా, ఉరవకొండలో జూనియర్ కాలేజీ కట్టినా, ఆసుపత్రి కట్టినా మహిళా జూనియర్ కాలేజ్, గ్రామాల్లో పాఠశాలల భవనాలు కట్టినా, జిబిసి కాలువలకు సిమెంట్ లైనింగ్ పూయడం కూడా తామే పని చేయడం జరిగిందని, గత ఐదేళ్లలో గంప మన్ను కాలువలో తీయలేదన్నారు. హవళిగి గ్రామంలో నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడే వారని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే గ్రామానికి పైప్ లైన్ వేయడం జరిగిందని, మరో 10 ఏళ్లు తాగునీటికి ఇబ్బంది లేదన్నారు. రాష్ట్రానికి మంత్రినైనా ఉరవకొండ నియోజకవర్గం అభివృద్ధికి మొదటి కూలీగానే పని చేస్తామన్నారు. ఉరవకొండ తనకు రాజకీయంగా జన్మనిచ్చిందని, ఈ స్థాయికి తీసుకు వచ్చిందని, గెలిచినా, ఓడినా కూడా 30 ఏళ్లుగా మిమ్మల్ని విడిచిపెట్టలేదన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలు అడక్కపోయినా నీటి పథకాన్ని మంజూరు చేశామని, గ్రామాల్లో అనేక సమస్యలు ఉన్నాయని, అన్నింటినీ ఒకదాని తర్వాత ఒకటి పరిష్కరిస్తామన్నారు. పాఠశాలలు, సిమెంట్ రోడ్లు, డ్రైనేజీలు అన్నింటిని అభివృద్ధి చేసుకుంటూ ముందుకు వెళతామని, ఖచ్చితంగా ఎక్కడ ఉన్నా కూడా ప్రజల కోసం తాము పనిచేస్తానన్నారు ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెప్తారు-మాజీ ఎమ్మెల్యే సత్తి

- కొంకుదురు గ్రామంలో రచ్చబండ నిర్వహణ





**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ అక్టోబర్ 22:** మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణపై కూటమి ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెప్తారని అనపర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో మెడికల్ కళాశాల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ, వైయస్ఆర్‌సీపీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమంలో భాగంగా రచ్చబండ కార్యక్రమాన్ని నిన్నటి రోజున బిక్కవోలు మండలం కొంకుదురు గ్రామంలో నిర్వహించారు. ప్రభుత్వ వైద్యరంగం కారణంగానే కరోనా విలయతాండవంలో ప్రజలకు సకాలంలో వైద్యం అందిందని అనపర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పోతుల వరప్రసాద్ రెడ్డి (బుజ్జి)(బిక్కవోలు మండల వైయస్ఆర్‌సీపీ కన్వీనర్), బొడ్డు ముత్యాలరావు (వైయస్ఆర్‌సీపీ రాష్ట్ర బూత్ కమిటీ సెక్రటరీ), సత్తి వీరమణి నాగిరెడ్డి( గ్రామ సర్పంచ్), చిన్నం శ్రీనివాస్ రెడ్డి ((గ్రామ శాఖ అధ్యక్షులు), రొంగల అప్పాజీ (నియోజవర్గ వైయస్ఆర్‌సీపీ ప్రచార కమిటీ అధ్యక్షులు),వి.వి.ఎస్.ఎన్ రెడ్డి (%ా.ఎ%) (ఎంపీటీసీ సభ్యులు), నల్లమిల్లి అమ్మిరెడ్డి (ఎంపీటీసీ సభ్యులు),%ా.జ% సూర్యనారాయణ రెడ్డి (బిక్కవోలు మండల యువజన విభాగం అధ్యక్షులు), కొవ్వూరి శేష కుమార్ రెడ్డి (పంచాయతీ వార్డు సభ్యులు), సాక పుష్పవతి(పంచాయతీ వార్డు సభ్యురాలు), ఏడువాక వెంకటరమణ(పంచాయతీ వార్డు సభ్యులు), తేతల శ్రీనివాస్ రెడ్డి (పంచాయతీ వార్డు సభ్యులు), కట్ట గోవిందు (పంచాయతీ వార్డు సభ్యులు), పడాల నాగిరెడ్డి (యువజన విభాగం సభ్యులు), తేతల నాగిరెడ్డి (యువజన విభాగం సభ్యులు) తదితర వైయస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తప్పిపోయిన విద్యార్థిని గుర్తింపు



**రాప్తాడు అంకుశం న్యూస్ అక్టోబర్ 22:** పాఠశాల నుండి ఇంటికి వెళ్ళకుండా వెళ్లిపోయిన విద్యార్థినిని రాప్తాడు పోలీసులు 24గంటల్లోనే ఛేదించారు. రాప్తాడు మండలం పంగల్ రోడ్డు కు చెందిన పి.శివప్రసాద్ కూతురు పి.అక్షిత ఓ ప్రైవేటు పాఠశాలలో 7వ తరగతి చదువుతోంది. మంగళవారం ఉదయం తల్లిదండ్రులు అబ్బాయిలు బాగా చదువుకోవాలని మందలించడంతో యధావిధిగా మంగళవారం ఉదయం పాఠశాలకు వెళ్లింది. తల్లిదండ్రులు ముందలించారనే కోపంతో సాయంత్రం ఆ బాలిక చదువుతున్న పాఠశాల వదిలిన తర్వాత సాయంత్రం 4గంటలకు ఇంటికి వెళ్ళలేదు. దీంతో ఆందోళన చెందిన తల్లిదండ్రులు రాప్తాడు పోలీస్ స్టేషన్లో సీఐ శ్రీహర్షకు ఫిర్యాదు చేశారు. అయన తన పోలీసు సిబ్బంది జగదీష్, ఎన్.తిప్పేస్వామిలను అప్రమత్తం చేశారు. వారు ఆ విద్యార్థిని కోసం వెతకడానికి పలుచోట్ల గాలించారు. చివరకు ఆ విద్యార్థిని హిందూపురంలోని బంధువుల దగ్గరకు వెళ్లేందుకు సిద్ధమై అక్కడి వారితో తన కుటుంబ సభ్యుల మొబైల్ కు మెసేజ్ పంపింది. పోలీసులు ఆ మెసేజ్ ద్వారా అక్షిత హిందూపురం ప్రాంతంలో ఉందని గుర్తించారు. అక్కడికి వారు వెళ్లి ఆ విద్యార్థినిని రాప్తాడు పోలీస్ స్టేషనుకి తీసుకువచ్చారు. సీఐ హర్ష తల్లిదండ్రులను పిలిపించి అప్పగించారు. తప్పిపోయిన తమ కూతురును 24 గంటల్లోనే ఆచూకీ కనుగొన్నందుకు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా జగదీష్, తిప్పేస్వామిలను పై అధికారులు అభినందించారు.